అయిదో అధ్యాయం-పదకల్పకావ్యయాలు (Clitics)

ఈ అధ్యాయంలో "పదకల్పకావ్యయం" అన్న పదబంధం clitic అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా వాడబడింది. భాషలో వివిధ పరిసరాలలో విస్తృతరీతిలో ప్రయోగాలలో కనిపిస్తున్న పదకల్పకావ్యయాలను ప్రత్యేక వ్యాకరణ వర్గంగా అధ్యయనం చేయవలసిన అవసరాన్ని గుర్తించి ఈ విభాగంలో వీటిని వివరించటం జరిగింది. పదకల్పకావ్యయాలకు (1) స్వతంత్ర ప్రయోగప్రతిపత్తి (స్వతంత్ర ప్రయోగ యోగ్యత) లేదు. కనుక వీటిని పదాలు అని అనలేం. (2) ప్రవర్తిల్లే తీరు ఆధారంగా విభాగించాల్సివచ్చినపుడు నామాలు, క్రియలు మొదలైన వాటికి చేరే 'డు', 'ము', 'రు' లవంటి ప్రత్యయాల వర్గంలోకి వీటిని చేర్చడం కుదరదు. కాబట్టి; వీటిని ప్రత్యయాలూ, పదాలూ కాని వర్గంగా అంటే పదకల్పకావ్యయాలుగా గ్రహించాలి. శ్రీరామాయణం కావ్యంలోని పదకల్పకావ్యయాలు ఏవార్థక, ప్రశ్నార్థక, సందేహార్థక, సముచ్చయార్థక, కిలార్థక, సంబోధనార్థకాలలో ప్రవర్తిల్లటాన్ని గుర్తించి వివరించటం జరిగింది.

ఆరో అధ్యాయం-వాక్య విజ్ఞానం (Syntax)

శ్రీ రామాయణం కావ్యంలోని వాక్యాలను స్వరూపవిభాగంగానూ, స్వభావ విభాగంగానూ విభజించి జరిపిన అనుశీలన ఈ అధ్యాయంలో ఉంది. స్వరూప విభాగంలో- శ్రీరామాయణం కావ్యంలోని వాక్యాలను(ద్విపదపాదాలలోని వాక్యాలు) సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలుగా విభజించి వివరించడం జరిగింది. స్వభావ విభాగంలో ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక, ఉభయ సంప్రార్థన, సందేహార్థక, నిశ్చయార్థక, సంబోధనార్థక, నిర్ధారక, కర్మణి, అనుకృతవాక్యాలను గుర్తించి విపులీకరించబడింది.

సప్తమ అధ్యాయం-జాతీయాలు, సామెతలు (Idiom&Usage, Proverbs)

శ్రీ రామాయణం కావ్యంలో ప్రయుక్తమైన జాతీయాలు, సామెతలు ఈ అధ్యాయంలో వివరించబడ్డాయి.

ఎనిమిదో అధ్యాయం- భాషాపరిశోధన-భాషాసంకేతజ్ఞత
(Language Research-Language Technology)

భాషాపరిశోధనలో '(Language Research) భాషా సంకేతజ్ఞత (Language Technology) ఉపయోగిస్తున్న తీరుకు సంబంధించిన వివరణాత్మక విశేషాలు ఈ అధ్యాయంలో ఉంటాయి. తెలుగుకు సంబంధించినంతవరకూ వ్యష్టి/సమష్టి పరిశోధనలలో ఎక్కువగా "సాహిత్యానుశీలన" జరిగి, "భాషాపరిశోధన" చాలా తక్కువగా జరిగింది. జరిగిన కొద్దిపాటి

పరిశోధనలో- మరీముఖ్యంగా తొలితరం భాషాపరిశోధకులు ఎదుర్కొన్న సమస్యలు అనేకం. వారి భాషాపరిశోధన ఎంచుకొన్న కావ్యా(లకు)నికి 'పదపట్టికలు'(concordance) నిర్మాణంతో ప్రారంభమయ్యేది. భాషాపరిశోధనారంగం లో సంగణకాలు (computers) ప్రవేశించిన తరువాత ఈ స్థితి మారింది. సహజ భాషా సమాకర(Natural Language Processing) పద్ధతి ఇటీవలి కాలంలో భారతీయ భాషల అనుశీలన లోకి ప్రవేశించింది. దీని ప్రధాన ఉద్దేశం- సంగణకాల ద్వారా మానవభాషతో సమానమైన సమాచారాన్ని సాధించటం, అటువంటి సమాచారాన్ని ఉత్పాదింపజేసి అనుశీలించటం. ఈ క్రమంలో అనుశీలనకు గ్రహించి జరిపే సంగణకాత్మక విశ్లేషణ సంక్లిష్టంగా ఉండి, అధిక విస్తృతినీ, పరిధినీ కలిగి ఉంటుంది. సంగణకాత్మక భాషానుశీలనతో అనంతమైన భాషా సామగ్రిని ఏకకాలంలో అనుశీలించవచ్చు. భాషా సంకేతజ్ఞతకు, సంగణకాత్మక విశ్లేషణలకూ, పరిశోధనకూ ఉపకరిస్తున్న ఇటువంటి 'సహజభాషా సమాకర ప్రయోగశాల'ను హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని 'అనువర్తిత భాషాశాస్త్ర, అనువాద అధ్యయనాల కేంద్రం'(Centre for Applied Linguistics and Translation Studies(CALTS)) సమకూర్చుకుంది. ప్రస్తుత పరిశోధనలో పైన వివరించిన 'భాషా సంకేతజ్ఞత' ఉపయోగించబడింది. విశ్వ విద్యాలయాల తెలుగు శాఖల్లో జరుగుతున్న భాషాపరిశోధనలో ఇటువంటి 'సంకేతజ్ఞత'(technology)ను ఉపయోగించటం ఇదే మొదలు.

తొమ్మిదో అధ్యాయం-ముగింపు (Conclusion)

శ్రీ రామాయణం కావ్యభాష ఆధారంగా జరిపిన ప్రస్తుత అధ్యయనంలో గమనించిన అంశాల క్రోడీకరణ, ముగింపు అనే విభాగాలు ఈ అధ్యాయంలో ఉన్నాయి.

## 9.2 పరిశోధన ఫలితాలు

1. శ్రీ రామాయణం కావ్యభాషలోని దేశ్య, తత్సమవర్ణాలను గుర్తించి భాషా శాస్త్ర పద్ధతి ననుసరించి పట్టికలోనిరూపించడం జరిగింది. గుర్తించిన మొత్తం వర్ణాలు47. వీటిలో వ్యంజనాలు:36, స్వరాలు:11. (చూ.పు.1)

2. శ్రీ రామాయణం కావ్య భాషలో స్పర్శం+తాడితం, ఊష్మం+తాడితం, అనునాసికం+తాడితం, అంతస్థం+తాడితం తో కూడిన హల్వర్ణాలతో రేఫ పదాది సంయుక్తత పొందుతుంది. (చూ. పు.8)

3. శ్రీ రామాయణం కావ్య భాషలో సాధు, శకట రేఫల స్వేచ్ఛా వినియోగం కనిపిస్తుంది. యతి, ప్రాస స్థానాలలో ఈ రెంటి సాంకర్యం ఉన్న ఉదాహరణలు శ్రీ రామాయణంలో ఉన్నాయి. (చూ. పు.8)

4. న, హ వర్ణాలకు ఉన్న సవర్ణాలను గుర్తించి చేసిన విపుల చర్చ ఈ అధ్యయనంలో ఉంది. (చూ. పు.17)

5. వర్ణవ్యాప్తి అన్న విభాగాన్ని హల్వర్ణవ్యాప్తి, అజ్వర్ణ వ్యాప్తి అన్న ప్రధాన విభాగాలుగానూ, ఒక్కో విభాగంలో పదాది, అచ్చుల మధ్య, పదాంతం అనే ఉపవిభాగాలలోనూ నిరూపించడం జరిగింది. (చూ. పు.18)

6. అచ్చుల, హల్లుల వర్ణాంతరతను కూడా నిరూపించడం జరిగింది. (చూ. పు.25-30)

7. భాషాశాస్త్ర మర్యాదలననుసరించి శ్రీ రామాయణం కావ్యభాష ఆధారంగా ధ్వనిపరిణామాలను నిరూపించడం జరిగింది. (చూ. పు. 30-33)

8. సంధి విభాగాన్ని అంతస్సంధి, బాహ్యసంధి అనే ప్రధాన విభాగాలలో నిరూపించడం జరిగింది. (చూ. పు. 34, 34-61)

9. అత్వ, గసడదవాదేశ సంధి రూపాలను అనుశీలించే సందర్భాలలో సంప్రదాయ వ్యాకర్తలు ఇచ్చిన సంధి నియమాలకు అపవాదాలుగా ఉన్న సంధిరూపాలను గురించి వివరించడం జరిగింది.(చూ. పు.42-52)

10. గసడదవాదేశ సంధి రూపాలలో టకారం, డకారంగా మారిన ప్రయోగాలు శ్రీ రామాయణంలో లేవు. (చూ. పు. 52)

11. శ్రీ రామాయణకావ్యంలోని నామప్రాతిపదికలను దేశ్య, అన్యదేశ్యాలుగా విభజించి అనుశీలించడం జరిగింది. (చూ. పు.62)

12. సంప్రదాయ భాషానుశీలకుల వివేచనకు భిన్నంగా దేశ్య నామప్రాతిపదికలను ప్రాథమిక, ద్వైస్థాయి, తృతీయ, తృతీయానంతర స్థాయి నిష్పన్న నామాలుగా చేసిన వివేచన ఉంది. (చూ. పు. 63)

13. క్రియా ప్రాతిపదికల వర్గీకరణలో సామాన్య, సిద్ధ అకర్మక, సకర్మక, సిద్ధ సకర్మక, సంశ్లిష్ట, సాధ్య సకర్మక, ప్రేరణ, సంయుక్త వంటి విభజన పద్ధతి అనుసరించబడింది. (చూ. పు.152)

14. కాల-భావ-బోధక ప్రత్యయాల విభజనలో, హలాది, తాలవ్యాచ్చు ఆదిగాగల ప్రత్యయాలు, కంఠ్యాచ్చు ఆదిగాగల ప్రత్యయాలు అనే విభజన పద్ధతి పాటించబడింది. (చూ. పు. 157)

15. ధాతుగత వర్ణ పరిణామసూత్రాల ఆధారంగా క్రియారూపాలను వర్గీకరించడం జరిగింది. (చూ. పు. 159)

16. పూర్వపరిశోధకులు 'ఇతర ధాతువులు' గా పేర్కొంటూ వస్తున్న ధాతువులను 'అనియత మార్పులు పొందే ధాతువర్గం'గా ఈ అధ్యయనంలో విపులీకరించడం జరిగింది. (చూ. పు. 174)

17. క్రియారూపాల అంతర్, బహిర్ నిర్మాణాలనుకూడా శాస్త్రవిహిత పద్ధతిలో నిరూపించడం జరిగింది. (చూ. పు. 195-213)

18. సంప్రదాయ భాషానుశీలనలలో క్రియారూపాలలో భాగంగా గుర్తించి వివేచిస్తున్న 'పదకల్పాల'ను ఈ అధ్యయనంలో ప్రత్యేక వ్యాకరణ వర్గంగా గుర్తించడం జరిగింది. పదకల్పాల ప్రత్యేక గుర్తింపుపై భాషావేత్తల నిరూపణలనుకూడా ఈ అధ్యాయంలో ఉదహరించడం జరిగింది. (చూ. పు. 225-238)

19. వాక్య విజ్ఞానాన్ని స్వరూప, స్వభావ విభాగాలుగా అనుశీలించడం
విభాగంలో సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాల చర్చఉంది. స్వభావ విభాగంలో ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక, అభ్యర్థన...ఇత్యాది వాక్యాల చర్చ ఉంది. (చూ. పు. 240, 246)

20. శ్రీ రామాయణం కావ్యంలో ప్రయుక్తమైన సామెతలు, జాతీయాలను వివరించడం జరిగింది. (చూ. పు. 252-259)

* * *

# అనుబంధం-I

## 10 వైకృతాలు (472)

ప్రొ. టి. దోణప్పగారి వైకృత పద స్వరూప నిరూపణము గ్రంథం ఆధారంగా శ్రీ రామాయణంలోని వైకృతపదాలను వాటి మాతృకలతో ఇక్కడ పట్టిక కూర్చడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
| 1. | అంగార | ఇంగాల | ఇంగలము(5:4198) |
| 2. | అంగులీయక | అంగులీయ | ఉంగరము(5:4866) |
| 3. | అంచిత | అంచియ | అంచె(6:7916) |
| 4. | అంత | అంతో | అంతు(3:982) |
| 5. | అంతః | అంతో | అందము(5:3876) |
| 6. | అంతఃపురమ్ | అంతేపురం | అంతిపురము(5:575) |
| 7. | అందుకా | అందుక/అందుయ | అందియ(2:5959) |
| 8. | అందోల | అందోల | అందలము(5:557) |
| 9. | అంశు | అంసో | అంచు(6:880) |
| 10. | అక్కా | అక్కా | అక్క(2:4591) |
| 11. | అక్ష | అక్ఖ | అక్కు(3:2448) |
| 12. | అగ్ర | అగ్గల | అగ్గలము(3:1771) |
| 13. | అటవీ | అడవీ | అడవి(2:2990) |
| 14. | అథఃకర | - | అతకరించు(4:2758) |
| 15. | అనాథ | అణాహ | అనద(2:9340) |
| 16. | అపసర | ఓసరిఅ | ఓసరు(6:10337) |
| 17. | అప్సరాః | అచ్ఛరా | అచ్చర(1:4537) |
| 18. | అప్సరాః | అచ్ఛరా | అచ్చర(1:4537) |
| 19. | అర్ఘః | అగ్ఘ | అగ్గించు(5:4764) |
| 20. | అర్పయ | ఒప్ప | ఒప్పగించు(1:5008) |
| 21. | అర్ప్- | ఒప్ప- | ఒప్ప-(5:2017) |
| 22. | అలక్తక | అలత్తుక | లత్తుక(5:2385) |
| 23. | అలప్తి | అలత్తి | అలతి(1:4471) |
| 24. | అవపాతః | - | ఓదము(3:281) |
| 25. | అవలగ్న | ఓలగ్గ- | ఓలగ(ము) ంబు(6:781) |
| 26. | అవిధవా | అవిహవా | ఐదువ(1:5303) |
| 27. | అస్త | అత్థ- | అత్త(మిల్లు)(2:1081) |
| 28. | అస్తి | అత్థి | ఆస్తి(5:4106) |
| 29. | అహంకార | అహంకార | హంకారము(6:216) |
| 30. | ఆకాశ | ఆకాస- | ఆకసము(6:308) |

| | | | |
|---|---|---|---|
| 31. | ఆజ్ఞ | ఆణత్తి | ఆనతి(1:4933) |
| 32. | ఆదాపక | అద్దాఅ | అద్దము(2:8484) |
| 33. | ఆద్య | ఆజ్జ | అజ్జ(1:1200) |
| 34. | ఆర్యః | అయ్యా | అయ్యా(3:5669) |
| 35. | ఆలక్షి | ఆలక్ఖ | ఆలకించు(6:972) |
| 36. | ఆశా | ఆసా | ఆస(2:7445) |
| 37. | ఆస్ఫాల | ఆప్ఫాల | అప్పళించు(6:5050) |
| 38. | ఆహార | ఆహారగ | ఆరగించు(4:5824) |
| 39. | ఇచ్ఛా | ఇచ్ఛా | ఇచ్ఛ(6:6051) |
| 40. | ఈర్ష్యా | ఈసా | ఈసు(6:1357) |
| 41. | ఉచ్చైః | ఉచ్ఛఅ | ఉచ్చి(5:4288) |
| 42. | ఉత్కటః | ఉక్కడ | ఉక్కడము(3:200) |
| 43. | ఉపకారికా | ఉపఆరిఆ | ఉప్పరిగ(5:384) |
| 44. | ఉపరి | ఉప్పరి | ఉప్పర(ము) ంబు(2:8466) |
| 45. | ఉపాధ్యాయః | ఒజ్ఝఆ | ఒజ్జ(1:5587) |
| 46. | ఉప్పత్తిః | ఉప్పత్తి | ఉప్పతిల్ల(6:9885) |
| 47. | ఉరః | ఉరం | రొమ్ము(6:770) |
| 48. | ఏకస్థ- | ఏకట్ఠ- | ఎక్కటి(4:875) |
| 49. | ఏకాంత | ఎక్కంత | ఏకతము(5:2840) |
| 50. | కంధరః | - | కందరము(2:5698) |
| 51. | కంబల | కంబల | కంబళి(4:2878) |
| 52 | కంబీ | కంబీ | కమ్మి(4:4001) |
| 53. | కంసకార | కంసఆర | కంచర(2:7860) |
| 54. | కటకమ్ | కడయం | కడియము(5:1433) |
| 55. | కట్టార | కట్టారీ/కటార | కటారి(3:4859) |
| 56. | కణికా | కణియా | గనియ(3:6253) |
| 57. | కదంబి | కయంబ | కడిమి(5:2202) |
| 58. | కన్య | - | కన్నె(1:45) |
| 59. | కపిల | కవిల | కవిల(6:11473) |
| 60. | కబళ | కవల | కవణము(2:4424) |
| 61. | కరట | కరడ | కరడు(2:8417)=పక్షివిశేషం |
| 62. | కరణః | కరణం | కరణము(2:9145) |
| 63. | కర్కశ | కక్కస | కక్కసము(6:2314) |
| 64. | కర్ణాట | కణ్ణాడ | కన్నడ(ము)(5:461) |
| 65. | కర్తరీ | కత్తరీ | కత్తెర(4:2610) |
| 66. | కర్త్రీ | కత్తియా | కత్తి(6:7187) |
| 67. | కర్పట | కప్పడ | కప్పడ(ము) ంబు(5:4316) |
| 68. | కర్పూర | కప్పూర- | కప్పురము(3:1307) |
| 69. | కర్షతి | కరిసఇ | కరిసించు(3:3854)=ఢీకొను |
| 70. | కల్ప | కప్ప | కప్పము(5:955) |

| | | | |
|---|---|---|---|
| 71. | కస్తూరి | కత్థూరీ | కస్తురి(5:935) |
| 72. | కాంస్యః | కంసో | కంచు(1:5243) |
| 73. | కాకః/కాకీ | కాఇ/కాయ | కాకి(2:9583) |
| 74. | కాకణ/ణీ | కాగణీ | కాని(2:2144) |
| 75. | కాచః | కచ్చ | గాజు(1:5314) |
| 76. | కాననం | కాణణం | కాన(2:2088) |
| 77. | కార్య- | కయ్య- | కయ్యము(2:10369) |
| 78. | కాష్ఠ | కట్ఠిఅ | కట్టిక(6:5080) |
| 79. | కాష్ఠికా | కట్ఠ | కట్టియ(6:39)=బాణం |
| 80. | కిన్నరా | - | కిన్నెర(1:5503) |
| 81. | కుండం | కుండం | గుంట(3:282) |
| 82. | కుండికా | కుండియా | గుండియ(1:3806) |
| 83. | కుంభకార- | కుంభార- | కుమ్మర(వారు)(2:7863) |
| 84. | కుజ్జ | కుజ్జ | గుజ్జు(4:995) |
| 85. | కుఠా(రికా)ర | కుఢార | గొడ్డలి(2:3483) |
| 86. | కుదండ | కుదండ | కోదండము(1:3158) |
| 87. | కుబ్జ(క/కా) | కుజ్జ(గ) | గొజ్జఁగ( ంగ)(3:1251)=పెద్ద చేమంతి |
| 88. | కుమారః | కుమర | కొమరుఁడు(1:3607) |
| 89. | కుమారీ | కుమరీ | కొమరిత(1:2930) |
| 90. | కుర్కుర | కుక్క/కుక్కుర | కుక్క(3:4783) |
| 91. | కుర్పాస | కుప్పాస- | కుపసము(4:4:353) |
| 92. | కూటక | - | కూకటి(1:1873) |
| 93. | కూర్చ | కుచ్చం | కుచ్చు(4:2609) |
| 94. | కృత | కత- | కతము(4:514) |
| 95. | కేలి | కే(లి)లీ | గేలి(6:8024) |
| 96. | కైకేయీ | కఇగ/కేకఈ | కైక(5:1217) |
| 97. | కోకిలః | కోఇ(లా)ల | కోయిల(3:4844) |
| 98. | కోటిః | కోడి | కోడి(5:1669) |
| 99. | కోణ | కోణగ | కొణిగె(5:1669) |
| 100. | కోణః | కోణ | కోన(4:2858) |
| 101. | క్షుద్ర | ఛుల్ల | చుల్ల(5:4070)=అల్పము |
| 102. | క్షురికా/ఛురికా | చురిఆ | సురియ(6:2952) |
| 103. | క్షేప | ఖేవ(ణ) | సేపు(6:7326) |
| 104. | క్షేమ- | ఖేమ- | సేమము(6:4456) |
| 105. | ఖండః | ఖండ | కండ(3:31142) |
| 106. | ఖడ్గః | ఖగ్గ | కగ్గము(3:4860) |
| 107. | ఖాద్యం | ఖజ్జ/గ/య | కజ్జము(6:5502)=భక్ష్యవిశేషం |
| 108. | ఖేచర | ఖేచర | కేసరి(4:6065) |
| 109. | ఖేటక | ఖేడయ- | కేడెము(2:8937) |

| | | | |
|---|---|---|---|
| 110. | గంతుః | గంతా | గంతు(5:1105) |
| 111. | గంధ | గంధ- | గంధము(1:5397) |
| 112. | గజః | - | గజ(2:961) |
| 113. | గణిత | - | గణుతి(6:4120) |
| 114. | గద్యాణః | - | గద్దియ(2:6682) |
| 115. | గరుడః | గరుడ | గరుడి(3:3001) |
| 116. | గర్త | - | గద్దియ(6:1204) |
| 117. | గర్వ | గబ్బ | గబ్బు(3:3216) |
| 118. | గర్వి | గవ్వి | గబ్బి(1:4545) |
| 119. | గవయః | గవయ | గోవ(6:10706)=ఒకరకపు ఎద్దు |
| 120. | గాఢ | గాఢ | గాడి(3:4391) |
| 121. | గాలిత | గాలియ | గాలించు(5:744) |
| 122. | గుర్జరత్రా | గుజ్జరత్తా | గుజరాతి(5:713) |
| 123. | గుహ్య | గుజ్ఝ | గుజగుజ(3:5998)=ఏకాంతం |
| 124. | గూఢాగార | కూడాఆర | గు(గూ)డారు(1:4978) |
| 125. | గృధ్ర | గద్ధ | గ్రద్ద(6:430) |
| 126. | గృధ్రః | గద్ధ | గద్ద(3:4758) |
| 127. | గృహః | గిహం | గీము(5:748) |
| 128. | గృహస్థ | ఘరత్థో | గరిత(2:10582) |
| 129. | గోధూమ | గోహూమ | గోధుమ(2:8500) |
| 130. | గోమేధకం | - | గోమేదికము(1:5392) |
| 131. | గౌరః | గఉర | గవర(న)(4:2640) |
| 132. | గ్రంథి | గంఠి | గంటు(3:5533)=ముడి |
| 133. | గ్రంథి | గంఠి | గంటు(4:2863) |
| 134. | గ్రహ | గహ | గాము(2:3064)=పిశాచం |
| 135. | గ్రావన్ | గావ | కరువ(3:4827) |
| 136. | ఘంటా | ఘంటా | గంట(1:1109) |
| 137. | ఘటికా | ఘడిఆ | గడియ(5:2392) |
| 138. | ఘట్టః | ఘట్ట | గట్టు(2:5302) |
| 139. | ఘర్ష | ఘాస | గాసి(5:1382) |
| 140. | ఘాత | ఘాయ- | గాయము(5:3144) |
| 141. | ఘూ(గూ)ర్జర | గుజ్జర | గుజ్జరి(2:8409) |
| 142. | ఘూక | ఘూఅ | గువ్వ(6:1745) |
| 143. | ఘూక | ఘూఅ | గూబ(6:5553) |
| 144. | ఘూర్ణ | ఘోల | గోల(5:4003)=కలకలం |
| 145. | ఘూర్ణ | ఘుమ్మ- | గుమ్మ(1:2764) |
| 146. | ఘూసః | ఘూస- | కసవు(2:4768) |
| 147. | ఘృష్ | ఘరిసో | కరుసు(4:6137)=నిష్ఠురోక్తి |
| 148. | చంద్రః | చందో | చందు(3:3857) |

| | | | |
|---|---|---|---|
| 149. | చంద్రః | చంధో | చందురు(ఁడు)(3:3857) |
| 150. | చంద్రమస్ | చందమ | చందమామ(2:4611) |
| 151. | చంపక- | చంపగ- | సంపెంగ(2:8444) |
| 152. | చక్కవాకీ | చక్రవాఈ | జక్కవ(4:2908) |
| 153. | చక్రికా | చక్కయ | చక్కి(2:8628)=పార్శ్వము |
| 154. | చతుర | చఉర | చదుర(2:1814)=చాతుర్యముగల స్త్రీ |
| 155. | చతురంగం | చఉరంగ | చదరంగము(1:5510) |
| 156. | చత్వర | ఛప్పర- | చప్పరము(6:483) |
| 157. | చమర | చమరం | సవరము(2:8441) |
| 158. | చలనక | చల్లణ- | చల్లడము(2:7845) |
| 159. | చిత్ర | చిత్త- | చిత్తరువు(1:1343) |
| 160. | చిత్రం | చిత్తం | చిత్తరువు(2:8307) |
| 161. | చేటికా | చేడిఆ | చేడియ(1:5309) |
| 162. | చోక్షః | చోక్ఖ | చొక్కము(1:5387) |
| 163. | ఛందస్ | ఛంద- | చందము(2:318) |
| 164. | ఛలం | ఛల | చలము(5:4243)=యుక్తి |
| 165. | ఛాత్త్రః | ఛత్త | చట్టు(6:5005) |
| 166. | ఛాయా | ఛాయా | చాయ(2:2314) |
| 167. | ఛిదుర | - | చిదురు(6:4988)=సూక్ష్మ ఖండం |
| 168. | జంఘు | జంఘా | జంగ(6:72)=కాలిపిక్క |
| 169. | జటా | జడా | జడ(2:2549) |
| 170. | జూట | జూడ- | జుట్టు(3:311) |
| 171. | ఝకట | ఝగడ | జగడము(6:310) |
| 172. | ఝూటన | ఝూడణం | జాడించు(3:3462) |
| 173. | ఢాలమ్ | - | డాలు(3:3857) |
| 174. | తపస్వీ | తవస్సిన్ | తపసి(2:10000) |
| 175. | తరుణీ | తరుణిఆ | తరుణి(2:1386) |
| 176. | తర్జన | తజ్జణమ్_ | తచ్చన(2:8424) |
| 177. | తామరసమ్ | తామరసం | తామర(3:1297) |
| 178. | తూణమ్ | తోణ-/తూణ- | దొన(3:5227) |
| 179. | తూది | తూలం/తూలిఅ | దూది(6:857) |
| 180. | తోరణమ్ | తోరణం | దోరణము(5:3601) |
| 181. | త్రిలిఙ్గః | తేలింగ- | తెలుఁగు(1:179) |
| 182. | త్రుటిత | తుట్ట | తుట్టె(6:5527) |
| 183. | త్వరా | - | దురము(3:2308) |
| 184. | దండః | దండ/డిఅ | దండుగు(2:7355)=అపరాధ శుల్కం) |
| 185. | దండః | దండో | దండు(5:5008) |
| 186. | దంతికా | దంతియా | దంతె(5:1106)=జాంబవతీ వృక్షం |

| | | | |
|---|---|---|---|
| 187. | దలపతి | దలపఈ | దళవాయి(2:9096) |
| 188. | దామనీ | దామణీ | దామెన(6:2390) |
| 189. | దాస్యమ్ | దాసో | దాసము(4:6174) |
| 190. | దిశా | దిసా | దెస(6:2719) |
| 191. | దీపకః | దీవఓ | దీమము(5:1992) |
| 192. | దీపన | దీవణం | దీవన(4:5592) |
| 193. | దీపికా | దీవిఆ | దీవియ(6:4194) |
| 194. | దుండుకః | - | దుండుగము(2:10498) |
| 195. | దృతిః | దిఇ | తిత్తి(3:224) |
| 196. | దేవః | దఇవ | దయ్యము(2:7129) |
| 197. | దేవః | దేవ్వో | దేవర(3:2137) |
| 198. | దేవీ | దేవీ | దేవేరి(3:2570) |
| 199. | దోష | దోస | దొసఁగు(6:1073) |
| 200. | దోష- | దోస- | దోసము(4:3512) |
| 201. | ద్రోణీ | దోణీ | దోని(2:8149) |
| 202. | ద్వయీ | దోఇ | దోయి(3:4155) |
| 203. | ద్వితీయా | విఇయా | విదియ(3:379) |
| 204. | ద్విముఖా | దోముహ | దోమ(3:2677) |
| 205. | ధాటీ | ధాడీ | దాడి(6:2100) |
| 206. | ధాతా | ధాఉ | తాత(1:192) |
| 207. | ధావ- | ధావ- | దవ్వు(1:2157) |
| 208. | ధుర్య,దౌరేయ | ధోరేయ | దొర(6:9110) |
| 209. | ధూమ | ధుమ్మ | దుమ్ము(3:289) |
| 210. | ధృఢ | దఢ | దళము(1:5422) |
| 211. | ధృష్టః | ధిట్ఠ | దిట్ట(6:66) |
| 212. | ధ్రువా | - | దరువు(1:2890) |
| 213. | నగర | ణగరం | నగరు(1:5378) |
| 214. | నాకబలిః | - | నాగవల్లి(4:2909) |
| 215. | నాగస్వరః | ణాగసర | నాగసరము(1:1300) |
| 216. | నాట్య- | ణట్టం | నట్టువుఁడు(2:3167) |
| 217. | నాడీ | నాడీ/లీ | నారి(6:8015)=వింటినారి |
| 218. | నారాచః | నారాఅం | నారసము(6:7740) |
| 219. | నింబూః | ణింబ/లింబ | నిమ్మ(2:7620) |
| 220. | నిజ- | ణియ- | నిజము(2:9607) |
| 221. | నిద్రా | నిద్దా | నిద్దుర(3-4757) |
| 222. | నిభః/నిభమ్ | నిభ- | నెపము(5:1326) |
| 223. | నియమః | ణిఅమ | నేమము(1:1778) |
| 224. | నిర్వర్త | ణివ్వట్ట | నివ్వటిల్లు(6:2112) |
| 225. | నిశ్రేణిః | నిస్సేణి | నిచ్చెన(2:1304) |
| 226. | నీలమ్ | నీలి | నీలి(1:4206) |

| | | | |
|---|---|---|---|
| 227. | న్యాయ | ణాయ- | నాయము(2:3318) |
| 228. | పంక్తిః | పంతి | బంతి(2:4712) |
| 229. | పంజరమ్ | పంజరం | పంజరము(1:5507) |
| 230. | పట్టః | పట్ట | పట్టు(5:4315) |
| 231. | పట్టికా | పట్టిఆ | పట్టియ(2:7006) |
| 232. | పట్టిశః | పట్టిసో | పట్టిసము(6:55) |
| 233. | పణిత | పణిదం | పన్నిదము(4:5767) |
| 234. | పరదేశిన్ | పరఏస | పరదేసి(3:3292) |
| 235. | పరీక్ష | పరిక్ఖ | పరికించు(2:3459) |
| 236. | పర్యంక | పలిఅంక/పల్లంక | పల్లకి(2:7437) |
| 237. | పలాపః | - | పలుపు(2:4367) |
| 238. | పల్య | పల్లం | పల్లము(2:7709)=గుంట |
| 239. | పల్యమ్ | పాలియా | పళ్ళెరము(2:8489) |
| 240. | పశ్చాత్ | పచ్ఛా | పజ్జ(1:4986) |
| 241. | పాటలః | పాడలా/లీ | పాదిరి(3:1298)=కలిగొట్టు చెట్టు |
| 242. | పాత్రమ్ | - | పాతర(6:2081) |
| 243. | పాదపట్ట | పాయవట్ట- | బాసట(2:922) |
| 244. | పాలకమ్ | పాలయం | పాళెము(2:3877) |
| 245. | పింఛికా | పిచ్ఛం | పించియము(2:5640) |
| 246. | పింతా | పింతా | పెంట(5:3510) |
| 247. | పిండః | పిండలఇయ | పిండలి(1:1952)=ముద్ద |
| 248. | పిండః | పిండో | పిండు(2:10658)=రాసి |
| 249. | పితృ | - | పితరు(ఁడు)లు(3:844) |
| 250. | పీఠః | పిఠ్ఠం | పీఁట(4:3635) |
| 251. | పుంజ | పింజిఅ | పుంజి(6:1075) |
| 252. | పుట్టికా | పుట్ట | పుట్టము(2:5298)=వస్త్రం |
| 253. | పుత్తలీ | పుత్తలీ | పుత్తడి(6:11227) |
| 254. | పున్నాగ | పుణ్ణాఅ | పొన్న(3:1093) |
| 255. | పులాక | పొల్ల | పొల్లు(3:2787)=శుష్కధాన్యం |
| 256. | పూగ- | పూగ- | పోఁక(1:5529) |
| 257. | పూజా | పుజ్జ | పూజ(2:5505) |
| 258. | పృథివీ | పుఢవీ | పుడమి(2:934) |
| 259. | పేటక | పడ | పెట్టి(5:4437) |
| 260. | పోటలమ్ | పోట్టలం | పొట్లము(2:8444) |
| 261. | ప్రకృతి | పకిది | పగిది(2:1045) |
| 262. | ప్రగ్రహ | పగ్గహో | పగ్గము(3:2589) |
| 263. | ప్రజ్ఞా | పజ్జా/పణ్ణా | పగ్గె(5:1151)=సామర్థ్యం |
| 264. | ప్రతిగ్రహ | పడి(గ్గ)గహ | పడిగము(1:5503)=కొయ్యపాత్ర |

| | | | |
|---|---|---|---|
| 265. | ప్రతిజ్ఞా | పఇణ్ణా | ప్రతిన(6:10733) |
| 266. | ప్రతిష్ఠాన | పఇట్ఠాణం | పైఠాణి(3:3793) |
| 267. | ప్రబల | - | ప్రబలు(3:1817) |
| 268. | ప్రయాణమ్ | పయాణం | పయనము(2:6595) |
| 269. | ప్రలాపః | పలావ | ప్రల్ల(3:2301) |
| 270. | ప్రవాల | పవాల- | పగడము(1:5386) |
| 271. | ప్రసాదః | పసాద | ప్రసాదము(3:3314) |
| 272. | ప్రసార | పసరోపసారో | పచరించు(3:2880) |
| 273. | ప్రాపః | పావ | ప్రాపు(3:3292) |
| 274. | ప్రేమా | పేమం | పెరిమ(1:5742) |
| 275. | ప్రేరిత | పేరిఅ | పేరెము(2:8354)=గతి భేదం |
| 276. | ప్రోఢ | పోఢ | ప్రోడ(6:7744)=వివేకి |
| 277. | ఫలక | ఫలఅ | పలక(4:2603) |
| 278. | ఫలమ్ | ఫలమ్ | పలము(1:3007) |
| 279. | బంధీ | బంధీ | బంది(5:45) |
| 280. | బాలిశః | బాలిస | పాలసుఁడు(4:584)=పాపాత్ముడు |
| 281. | బాహిర్ | బహిర | బాహిరము(6:10969) |
| 282. | బిందుక | బిందుఇఅ | బిందె(3:6262) |
| 283. | బిడాలః | బిలాడ | పిల్లి(2:5386) |
| 284. | బుద్ధిః | బుద్ధి | బుద్ది(3:846) |
| 285. | బుద్బుదః | - | బుద్బుదము(2:8430) |
| 286. | బ్రహ్మన్ | బంభ- | బొమ్మ(2:3697) |
| 287. | బ్రాహ్మణ | బంభణ | బాఁప(న)(2:3531) |
| 288. | భండాగార | భండార | బండారము(1:4967) |
| 289. | భట- | భడ- | బంటు(1:5570) |
| 290. | భటః | భడ | బంటు(2:5038)=భక్తుడు/దాసుడు |
| 291. | భట్టః | భట్టో | బట్టు(6:5054) |
| 292. | భరణీ | భరణీ | బరణి(3:3545) |
| 293. | భాగ | భాగ | బాగు(4:2950) |
| 294. | భాగః | భాగ | బాగములు(2:8437) |
| 295. | భారః | భారో | బరువు(2:7705) |
| 296. | భాషా | భాసా | బాస(5:4949) |
| 297. | భీత | భీద | బీద(2:1103) |
| 298. | భుజ- | భుఅం | బుజము(2:1736) |
| 299. | భూతి | భూఇ | బూది(2:4178) |
| 300. | భూవ/భ్రూ | భుమా | బొమ(2:8757) |
| 301. | భూషా | భూసా | పూస(2:10648) |
| 302. | భృంగార(క) | భింగార(క) | బంగారము(3:2980) |
| 303. | భ్రామః | భామ | బాము(6:2388)=వ్యాకులపరుచుట |

| | | | |
|---|---|---|---|
| 304. | మంచః | మంచో | మంచము(2:7694) |
| 305. | మంజూషా | మంజూసా | మందసము(1:4825) |
| 306. | మంత్రిన్ | మంతి | మంతి(5:4943)=సలహా |
| 307. | మతిః | మది/మఇ | మది(5:3812) |
| 308. | మత్సర- | మచ్ఛర | మచ్చరము(2:8901) |
| 309. | మన్యత్యే | మణ్ణణం | మన్నన(6:4130) |
| 310. | మర్కటః | మక్కడ | మరకటము(6:231) |
| 311. | మర్ధలః | మద్దల | మద్దెల(2:8392) |
| 312. | మల్లికా | మల్లిఆ | మల్లియ(4:2937) |
| 313. | మాణిక్య | మాణిక్కం | మానికము(4:3630) |
| 314. | మానుషీ | మాణుంసీ | మానిసి(5:1956) |
| 315. | మారః | మారో | మారుఁడు(1:4616) |
| 316. | మార్జన | మజ్జణం | మజ్జనము(2:4421) |
| 317. | మార్జికా | మజ్జిఆ | మజ్జిగ(2:8462) |
| 318. | మాలికా | మాడిఅ | మాళిగ(5:1180) |
| 319. | మాలికా | మాడిఅం | మాడుగు(2:3562)=గృహం |
| 320. | మిథిలా | - | మిథిల(1:5144) |
| 321. | మిరికా | మిరిఅం | మిరియ(ము)పు(3:2978) |
| 322. | ముంజీ | ముంజో | ముంజి(4:318)=దర్భల మొలతాడు |
| 323. | ముండ | ముండో | ముండ(5:507)=ఖండితం |
| 324. | ముండమ్ | మోండం | మొండి(6:71) |
| 325. | ముండితమ్ | ముండిఅ | మొండియము(6:10245)<br>మొండెము(6:8158) |
| 326. | ముక్తా/మౌక్తికమ్ | ముత్తియం,ముత్తా | ముత్తియము(1:5391)<br>ముత్తెము(3:2973)<br>ముత్యము(1:5449) |
| 327. | ముఖ | ముహ | మొకము(5:2234) |
| 328. | ముఖరమ్ | మొహరం | మొకరి(1:2764) |
| 329. | ముద్రా | ముద్దిఆ | ముద్దియ (3:5434)=ముగ్ధస్త్రీ |
| 330. | ముష్టి | ముసంఢీ | ముసుఁడి(2:3787) |
| 331. | మూర్ఛా | ముచ్ఛా | ముచ్చ(1:2618) |
| 332. | మృగః/మృగీ | మిగ/మయో | మెగము(3:3546)=హరిణము |
| 333. | మృగశిరస్ | మిగసిర | మీసర(1:188) |
| 334. | మృత | మడ | మడియు(5:3601) |
| 335. | మృత్తికా | మట్టి/ట్టీ | మట్టి(4:3184) |
| 336. | మృత్యు | మిచ్చు | మిత్తి(6:576) |
| 337. | మేథస్ | మేఅ- | మెదడు(6:2319) |
| 338. | మేరుః | మేరు | మేరువు(1:5555) |
| 339. | మోక్షః | మోక్ఖ | మొక్కము(2:661) |